జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
సోమవారం 16 జూన్ 2025 పేజీలు : 10



## కాంగ్రెస్ గొల్లకుర్మల హామీలను అమలు చేయాలి



గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ గొల్ల కుర్మలకు ఇస్తామన్న రెండు లక్షల రూపాయల నగదు బదిలీ పథకం వెంటనే ప్రారంభించాలని గొర్రెల మేకల పెంపందార్ల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఆశావాహులలో
# ఆశలు!





### ముందు ఎంపీటీసీ, జెడ్పీటీసీ..
### తర్వాతే పంచాయితీ మున్సిపల్ ఎన్నికలు
### పాత రిజర్వేషన్లే కొనసాగింపు
### స్పష్టత నిచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

సంస్థాన్ నారాయణపురం, జూన్ 15, (ప్రజాజ్యోతి)

ముందు ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాకే గ్రామ పంచాయతీ మున్సిపాలిటీల ఎన్నికలను నిర్వహించనున్నట్లు రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేయడంతో ఆశావాహ - మిగతా2లో

## డాక్టరేట్ సాధించిన
# గిరి పుత్రుడు చందర్



- -రత్య తండా వాసుకి డాక్టరేట్
- -అభినందించిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

2

## ఆర్యవైశ్య సేవా స్ఫూర్తి సమస్త లోకానికి ఆదర్శం




- ఆర్యవైశ్యులు అని రంగాల్లో అగ్రస్థానంలో నిలవాలి
- ఆర్యవైశ్యులకు మంత్రి ఉత్తం నేను ఎంతో రుణపడి ఉంటాం
- ఆర్యవైశ్య భవన నిర్మాణానికి సహకరిస్తా
- గత 30 ఏళ్లుగా మా దంపతులకు ఆర్యవైశ్యులతో అనుబంధం విడదీయలేనిది : ఎమ్మెల్యే

3

# ప్రశ్నించినప్పుడే అద్భుతాలు సృష్టించగలరు

ఆంగ్ల విద్య ద్వారా ప్రపంచాన్నిజయించవచ్చు
అవకాశాలు వచ్చినప్పుడే అందిపుచ్చుకోవాలి
ఎన్నారై,సామాజికవేత్త చెరుపల్లి శ్రీనివాస్



**మిర్యాలగూడ, జూన్ 15,(ప్రజా జ్యోతి):** విద్యార్థులు ఉపాధ్యాయులను ప్రశ్నించడం ద్వారా అద్భుతాలు సృష్టించడం సాధ్యమవుతుందని ఎన్నారై, సామాజికవేత్త చెరుపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యార్థులకు లక్ష రూపాయలు విలువగల నోటు పుస్తకాలు, పెన్నులు తోపాటు పాఠశాలకు రెండు కంప్యూటర్లను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే పాఠశాలగా గుర్తింపు పొందిన సరస్వతి విద్యాలయాలు విద్యార్థులను ఉత్తమ పౌరులుగాతీర్చిదిద్దేందుకు కృషి చేస్తాయన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఆంగ్ల విద్యను అభ్యసించడం తప్పనిసరి అయినప్పటికీ దేశభక్తిని, ధర్మాన్ని, సంఘసేవను మర్చిపోవద్దని గుర్తు చేశారు. వచ్చిన అవకాశాలనుసద్వినియోగం చేసుకోవాలని అవకాశాల కోసం మనం ఎదురు చూడవద్దనివాటిని మనమే సృష్టించుకోవాలని తెలిపారు. ఒకరి వద్ద పనిచేసే స్వభావాన్ని విడనాడి పదిమందికి మనం పని కల్పించే విధంగా ఎదగాలనే సంకల్పాన్ని తీసుకొని విద్యార్థులుచదువుకోవాలని అందులో విజేతలు కావాలని కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లలతో రోజుకు కొంత సమయాన్ని కేటాయించి వారితో గడపాలని అప్పుడే పిల్లల్లో చెడు స్వభావం దరిచేరదని తెలిపారు. పాఠశాల సమితి ప్రధాన కార్యదర్శి యామిని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నల్లగొండ జిల్లా గట్టుప్పల్ ప్రాంతానికి చెందిన ఎన్నారై చెరుపల్లి శ్రీనివాస్ మిర్యాలగూడ లోని శిశుమందిర్ కు చేయూతనివ్వడం అభినందనీయమన్నారు. దాతలు ఇచ్చిన అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని చక్కగా చదువుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సమితి సభ్యులు గూడూరు శ్రీనివాసరావు, ప్రధానాచార్యులు చెన్నూరు రవికుమార్, గట్టుపల్ ప్రధానోపాధ్యాయుడు నరేష్ తో పాటు ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి

ఉస్తేల సృజన



**చింతలపాలెం, జూన్ 15 (ప్రజా జ్యోతి) :** ఆపరేషన్ కగార్ పేరిట జరుగుతున్న హత్యాకాండ ను తక్షణమే నిలిపివేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన డిమాండ్ చేశారు. చింతలపాలెం మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయం వద్ద ఆదివారం వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని అనంతరం ఆమె మాట్లాడుతూ ఈనెల 17 న హైదరాబాదులోని ధర్నా చౌక్ వద్ద నిర్వహించనున్న మహాధర్నా ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులపై యుద్ధం నిర్వహిస్తోందన్నారు. గత 17 నెలల్లో దాదాపు 500 మంది మావోయిస్టులు హతమవ్వగా, వారిలో 300 మందికి పైగా ఆదివాసీలే ఉన్నారని. అభివృద్ధి పేరిట రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ, ప్రకృతి వనరులు, ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించేందుకు ఈ చర్యలు చేపడుతున్నాయని విమర్శించారు. కాల్పుల విరమణ ప్రకటించి మావోయిస్టు పార్టీలతో శాంతి చర్చలు జరిపేందుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు రావాలని సిపిఐ డిమాండ్ చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు ఉస్తేల నారాయణరెడ్డి, మండల కార్యదర్శి చింతిరాల రవి, గ్రామ శాఖ కార్యదర్శి గంధం మంగయ్య, నాయకులు వీరబాబు, జియాఉద్దీన్, హైమవతి, శ్రీనివాసరావు, రామారావు, రామయ్య, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పల్లపు బుద్ధుని పుట్టిన రోజు వేడుకలు



**చిట్యాల జూన్ 15(ప్రజా జ్యోతి):** తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు పల్లపు బుద్ధుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉరుమడ్ల గ్రామంలో పలువురు నాయకులు కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు పల్లపు బుద్ధుడు జన్మదినం సందర్భంగా కనకదుర్గ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం చిట్యాల పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు.బుద్ధుడు మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, మర్రి రమేష్,పాకాల దినేష్,రూపని యాదయ్య, మర్రి శ్రీకాంత్,ఉయ్యాల నరేష్,గుత్తా రవీందర్ రెడ్డి,మేడబోయిన శ్రీను,బోయ స్వామి, అనంతుల శంకర్,పాకాల మధు,రూపని ఎల్లయ్య, జహంగీర్, ఉయ్యాల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## బస్ పాస్ ధరల పెంపు నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలి



-బస్ పాస్ ధరలను పెంచి ప్రజలపై గుదిబండను మోపారు
-అనేక రూట్లల్లో విద్యార్థుల కోసం బస్సులు నడపడం లేదు
-ప్రజలను దోచుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అలవాటుపడింది
-బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ

**దేవరకొండ, జూన్ 15(ప్రజా జ్యోతి )** బస్ పాస్ ధరల పెంపు నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలి అని బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం దేవరకొండ పట్టణంలో ఆయన మాట్లాడుతూ.......బస్ పాస్ ధరలను పెంచి ప్రజలపై ప్రభుత్వం పెనుభారాన్ని మోపింది అని ఆయన తెలిపారు. విద్యార్థులుపై తీవ్రంగా ఆర్థిక భారం పడుతుంది అని ఆయన ఆరోపించారు. బస్ పాస్ ధరలను పెంచి ప్రజలపై గుదిబండను మోపారు అని ఆయన అన్నారు. అనేక రూట్లల్లో విద్యార్థుల కోసం బస్సులు నడపడం లేదు అని ఆయన ఆరోపించారు. ప్రజలను దోచుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అలవాటుపడింది అని ఆయన అన్నారు. బస్ పాస్ ఛార్జీలు పెంచి పేద విద్యార్థులపై ఆర్థిక భారం మోపుతున్న కాంగ్రెస్ సర్కార్ అని,ఖజానా నింపుకునేందుకు విద్యార్థులే దొరికారా అని ఆయన ప్రశ్నించారు.

## డాక్టరేట్ సాధించిన గిరి పుత్రుడు చందర్



-రత్య తండా వాసుకి డాక్టరేట్
-అభినందించిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, జూన్ 15(ప్రజా జ్యోతి )** దేవరకొండ మండలం రత్య తండాకు చెందిన రమావత్ చందర్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగంలో ఉస్మానియా యూనివర్సిటీ లో డాక్టరేట్ పొందారు. ఆదివారం డాక్టరేట్ సాధించిన చందర్ ను బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా చందర్ ను శాలువతో మాట్లాడుతూ......గిరిజన తండాకు చెందిన చందర్ డాక్టరేట్ పొందడం అభినందనీయమని ఆయన అన్నారు. కృషి పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని నిరుపేద అన్నారు. చందర్ మరింత ఉన్నత ఆయన అన్నారు. రత్య తండలో మొదటి డాక్టరేట్ పొందిన చందర్ అని ఆయన తెలిపారు.

## పేకాట రాయుళ్ల అరెస్టు



**గరిడేపల్లి,జూన్ 15(ప్రజా జ్యోతి):** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కట్టవారిగూడెం గ్రామంలో పేకాట ఆడుతున్న పదిమందిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ చలికంటి నరేష్ తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు ఆదివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా రహస్యంగా పేకాడుతున్న పదిమంది గ్రామానికి చెందిన పట్టేటి శ్రీకాంత్,రాయిరాల కొండలు, గోపీచంద్,పూసపాటి వినయ్, గాంధీ,భాస్కర్,లేత సురేష్, పఠాన్ సైదా,రాయిరాల గోపి, గండమల వెంకన్న,మీసాల శివాజీ,ధార రాజు,పఠాన్, మహబూబ్ అలీ,బల్గూరి వెంకటయ్యలు ముగ్గురు వ్యక్తులు పారిపోయారు. వారి దగ్గర నుంచి రూపాయల నగదు,ఏడు సెల్ ఫోన్లు,ఏడు బైకులు స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ఆర్యవైశ్య సేవా స్ఫూర్తి సమస్త లోకానికి ఆదర్శం








ఆర్యవైశ్యులు అని రంగాల్లో అగ్రస్థానంలో నిలవాలి
ఆర్యవైశ్యులకు మంత్రి ఉత్తం నేను ఎంతో రుణపడి ఉంటాం
ఆర్యవైశ్య భవన నిర్మాణానికి సహకరిస్తా
గత 30 ఏళ్లుగా మా దంపతులకు ఆర్యవైశ్యులతో అనుబంధం విడదీయలేనిది
ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి
గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రమాణ స్వీకార మహోత్సవం
జిల్లా నలుమూలల నుండి పోటెత్తిన ఆర్య వైశ్యులు

**కోదాడ టౌన్, జూన్ 15 (ప్రజా జ్యోతి):** ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో అగ్ర స్థానంలో నిలవాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం అన్నారు. ఆదివారం స్థానిక గుడు గుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గత 30 ఏళ్లుగా మంత్రి ఉత్తం తోపాటు తనకు ఆర్యవైశ్య సంఘాలతో విడదీయని అనుబంధం ఉందని ఆత్మీయ భావాన్ని వ్యక్తం చేశారు. తమ ఇంటి ఆడబిడ్డగా తనను ఆదరిస్తున్నారన్నారు. ఆర్యవైశ్య సేవ స్ఫూర్తి సమస్త లోకానికి ఆదర్శమని కొనియాడారు. ఆర్యవైశ్యుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానన్నారు. ఏ సమస్య ఉన్న తనను నేరుగా కలవవచ్చున్నారు. ఆర్యవైశ్య భవన నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. వాసవి మాత ఆశీర్వాదంతో అతి త్వరలో భవన నిర్మాణానికి పనులు ప్రారంభమవుతాయన్నారు. ఆర్యవైశ్య మహాసభ రాష్ట్రంలోనే అత్యంత బలమైన సంఘం అన్నారు. సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గం సామాజిక సేవ రంగంలో అగ్రస్థానంలో నిలిచి రాష్ట్రంలో పేరుగాంచాలని, నూతన కార్యవర్గానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఆర్యవైశ్య మహాసభ జిల్లా మహిళా విభాగం మరింత చైతన్యవంతంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా మహాసభ పక్షాన ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు. రాష్ట్ర మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కోదాడ వైశ్యులు రాజకీయ చైతన్యంలో అగ్రస్థానంలో ఉంటారని కొనియాడారు. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం ద్వారా పేద ఆర్యవైశ్యులకు ఆర్థిక సహకారం అందిస్తానన్నారు. ఆర్యవైశ్యులు ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలన్నారు. అనంతరం నూతన అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఇమ్మడి సోమనర్సయ్య, కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్ తో పాటు కార్య వర్గానికి రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ, మహిళా విభాగంలో ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలుగా గరినే ఉమామహేశ్వరి, ప్రధాన కార్యదర్శిగా విజయలక్ష్మి, కోశాధికారిగా వెంకటలక్ష్మి తోపాటు కార్యవర్గాన్ని రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఉప్పల శారద, జిల్లా రాజకీయ విభాగ చైర్మన్ కక్కిరేని శ్రీనివాస్ మీడియా విభాగ చైర్మన్ వంగవీటి శ్రీనివాసరావు ఎన్నారై విభాగం చైర్మన్ ఇరుకుల చెన్నకేశవరావు వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నాగేశ్వరరావు లచే ఇరుకుల్ల రామకృష్ణ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం జిల్లా యువజన సంఘం అధ్యక్షులుగా బొమ్మిడి అశోక్, ప్రధాన కార్యదర్శిగా చల్ల అశోక్, కోశాధికారిగా స్వామి గణేష్ , ఉపాధ్యక్షులుగా డాక్టర్ భరత్ చంద్ర, ఇమ్మడి అనంత చక్రవర్తి, భరత్ ,సాయి, ప్రవీణ్ లచే రాష్ట్ర ఉపాధ్యక్షులు ఊరే లక్ష్మణ్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ముఖ్య అతిథులను, నూతన కార్యవర్గ సభ్యులను, ఆర్యవైశ్య పెద్దలను ఘనంగా సన్మానించారు. కాగా జిల్లా ప్రమాణ స్వీకార మహోత్సవానికి జిల్లా వ్యాప్తంగా ఆర్యవైశ్యులు తరలివచ్చారు. సభా ప్రాంగణం ఆర్యవైశ్య సోదరులతో మహిళలతో సందడిగా మారింది. జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షుడు మా శెట్టి అనంత రాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, సంఘ నాయకులు అవోపా బాధ్యులు వాసవి క్లబ్ బాధ్యులు , జిల్లా లోని వివిధ మండలాల, గ్రామాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రతిభ సాధించిన విద్యార్థినికి ప్రోత్సాహక బహుమతి

**పెన్ పహాడ్ మండలం జూన్ 15 (ప్రజా జ్యోతి):.** మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామానికి చెందిన విద్యార్థిని పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సందర్భంగా గ్రామానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ దంపతులు పదివేల రూపాయల నగదు ప్రోత్సాహక బహుమతిని అందించి ఉన్నతంగా చదువుకోవాలని ప్రోత్సహించారు. దూపహాడ్ గ్రామానికి చెందిన బొల్లెపల్లి మల్లికార్జున్ మమత దంపతుల కుమార్తె బొల్లెపల్లి నిఖిల గ్రామం నుండి గరిడేపల్లి మండలం గడ్డిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకొని ఉత్తమ ప్రతిభ కనపరిచినందుకుగాను గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగుల కమిటీ ఆధ్వర్యంలో పాత గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో సూర్యాపేటలో ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ధూపహాడ్ గ్రామానికి చెందిన బోయిళ్ళ అరవిందు శ్యామల దంపతులు పదివేల రూపాయల నగదు ప్రోత్సాహ బహుమతిని అందించారు. ఈ సందర్భంగా దాత అరవింద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదివి గ్రామంలో



ఎక్కువ మార్కులు సంపాదించిన వారికి ఈ బహుమతిని అందిస్తామని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఉన్నతంగా చదవి ఉన్నతంగా ఎదగాలని గ్రామానికి వారి తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు అనంతరం నిఖిలకు, దాత దంపతులకు ఉద్యోగుల కమిటీ ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉద్యోగస్తులు, విద్యావేత్తలు, యువతి, యువకులు, మహిళలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు...

## ఆత్మగౌరవం.. అభివృద్ధే ఎమ్మెల్యే సామేల్ లక్ష్యం



కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి

**తుంగతుర్తి, జూన్ 15,(ప్రజా జ్యోతి):** తుంగతుర్తి నియోజకవర్గ ప్రజల ఆత్మగౌరవం, అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ పై కావాలా నీకు కొంతమంది వ్యక్తులు సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు జాయిన్ ఝాన్సీ రాజిరెడ్డి మండిపడ్డారు. ఆదివారం ఆమె మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ... గతంలో పది సంవత్సరాలు పరిపాలించిన బిఆర్ఎస్ నాయకులు ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన పాపాన పోలేదని ఎద్దేవ చేశారు. ఎమ్మెల్యేగా సామెల్ ఎన్నికైన నాటినుండి నిత్యం ప్రజల్లో ఉంటూ ఈ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచాలని తాపత్రయంతో నిధుల కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు మంత్రులను అనేకసార్లు కలిసిన ఘనత ఎమ్మెల్యే ది అన్నారు. అలాంటి ఎమ్మెల్యేపై సోషల్ మీడియాను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేయాలని కొంతమంది కుట్రలు కొనసాగిస్తూ అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యేను ప్రత్యక్షంగా ఎదురుకోలేక కల్పిత వీడియోలు సృష్టించడం సూర్యుడి పై ఉమ్మి వేయడం లాంటిది అన్నారు. అసత్య ప్రచారాలతో పబ్బం గడుపుకోవాలనే నాయకులకు రానున్న రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

## ఊట్కూరులో ఇంటిగ్రేడ్ స్కూల్ ఏర్పాటు కోసం స్థలం పరిశీలన

-మాజీ సీఎల్పీ నేత, కుందూరు జానారెడ్డి



**నిడమనూరు,జూన్15(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇంటిగ్రేడ్ స్కూల్ ఊట్కూరు గ్రామంలో ఏర్పాటు చేయడం కోసం మాజీ సీఎల్పీ నేత, కుందూరు జానారెడ్డి ఆదివారం నిడమనూరు మండలంలోని ఊట్కూరు గ్రామంలో ప్రభుత్వ స్థలాన్ని మాజీ సీఎల్పీ నేత, కుందూరు జానారెడ్డి పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇంటిగ్రేడ్ స్కూల్ ఊట్కూరు గ్రామంలో అనుకూలంగా ఉంటుందని ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొండేటి మల్లయ్య , నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం , రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి యడవెల్లి వల్లభ్ రెడ్డి, ఊట్కూర్ మాజీ సర్పంచులు నర్సింగ్ కృష్ణయ్య గౌడ్ , నర్సింగ్ విజయకుమార్ , టీపీసీసీ డెలిగేట్ సభ్యులు ముంగి శివమారయ్య , ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉదయ సముద్రం కుడికాలువ భూసేకరణ సర్వే అడ్డుకున్న రైతులు

**కాలువలో భూమి కోల్పోతున్న రైతులకు పరిహారం పెంచాలి**

**చిట్యాల జూన్ 15(ప్రజా జ్యోతి (బీ** ఉదయ సముద్రం బ్రాహ్మణ వెల్లంల కుడికాలువ భూసేకరణ సర్వేనీ వట్టిమర్తి గ్రామ రైతులు అడ్డుకున్నారు.పరిహారం నిర్ణయించకుండా సర్వే ఎలా నిర్వహిస్తారని ఈ సందర్భంగా భూ సర్వే కోసం వచ్చిన డిఈ శ్రీనివాస్, ఏఈ రాజశేఖర్ రెడ్డి, సర్వేయర్ రజినీకాంత్ లతో రైతులు మాట్లాడుతూ భూ నిర్వాసిత రైతులకు సరైన నష్టపరిహారం నిర్ణయించే వరకు సర్వే చేయొద్దని గతంలోనే ఆర్డీఓ కోరామని, కానీ ఇప్పుడు పరిహారం విషయం తేల్చకుండా సర్వేకు ఎలా వచ్చారని వారిని నిలదీశారు.బహిరంగ మార్కెట్ రేట్ ప్రకారం పరిహారంకి ఒప్పందం జరిగిన తరువాతనే సర్వే చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా చెరువు కింది నుండి కాల్వ వెళ్తున్నధని అందువల్ల వట్టిమర్తి గ్రామ చెరువులోకి లిఫ్ట్ ద్వారా నీటిని నింపాలని కోరారు. రైతుల డిమాండ్ల విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని ఈ సందర్భంగా డిఈ శ్రీనివాస్ తెలిపారు.కలెక్టర్ కల్పించుకుని తమకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా రైతులు కోరారు..ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ నర్రా మోహన్ రెడ్డి, రైతులు నర్రా భిక్షంరెడ్డి ,అక్కెనపల్లి యాదగిరి, నర్రా లవేందర్ రెడ్డి, దూదిగామ స్వామి, దూదిగామ మల్లయ్య,పాలాల యాదయ్య,మేడి వీరస్వామి,నర్రా శ్రీకాంత్ రెడ్డి,లెంకల సత్తి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ గొల్లకుర్మల హామీలను అమలు చేయాలి

**గొల్ల కుర్మలకు నగదు బదిలీ వెంటనే ప్రారంభించాలి**

**-జిఎంపియస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ**

**భూదాన్ పోచంపల్లి, జూన్ 15 (ప్రజాజ్యోతి)** గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ గొల్ల కుర్మలకు ఇస్తామన్న రెండు లక్షల రూపాయల నగదు బదిలీ పథకం వెంటనే ప్రారంభించాలని గొర్రెల మేకల పెంపందార్ల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం రోజున భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని కోదండ రాంరెడ్డి పెద్దన్న భవనంలో గొర్రెల మేకల పెంపందార్ల సంఘం సమావేశం నేలకంటి జంగయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా నరసింహ హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వం 2017లో ప్రారంభించిన గొర్రెల పంపిణీ పథకంలో రెండవ విడతగా జిల్లాలో 13000 యూనిట్లు రావాల్సి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో నగదు బదిలీ ద్వారా ప్రతి ఒక్కరికి రెండు లక్షల రూపాయల చొప్పున జమ చేస్తామని హామీ ఇచ్చి యేడాదిన్నర దాటినా అమలు చేయలేదని విమర్శించారు. వరుసగా ప్రభుత్వాలు గొల్ల కురుమలను కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయి తప్ప హామీల అమలులో చిత్తశుద్ధి లేదన్నారు.



యాదాద్రి జిల్లాలో 342 మంది 43,750 రూపాయల చొప్పున నాలుగేళ్ళ క్రితం డీడీలు తీసి కలెక్టర్ ఖాతాలో జమ చేయగా ప్రస్తుత ప్రభుత్వం వారికి డబ్బులు తిరిగి ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నగదు బదిలీ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో తమ వాటా కోసం గొల్ల కుర్మలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డైరెక్టర్ బండారు నరసింహ, జిఎంపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీశైలం, ఎంపీఎస్ నాయకులు తంగళ్ళ బుచ్చయ్య, చంద్రయ్య, అల్లం మల్లయ్య, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# శారీరక శ్రమ మంచి ఆహారం జీవితానికి భరోసానిస్తుంది

**- జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వైద్య శిబిరం**



**మిర్యాలగూడ, జూన్ 15, ( ప్రజాజ్యోతి ):** మారుతున్న కాలానికి అనుగుణంగా ఆహారపు అలవాట్లనుమార్చుకొవాలని ఆయువు ప్రమాణాన్ని పెంచుకోవాలని ప్రముఖ నరాల వైద్యులు గోపాలం శివన్నారాయణ అన్నారు. ఆదివారం మిర్యాలగూడ హౌసింగ్ బోర్డు కాలనీ నవజ్యోతి పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిభిరంలో పాల్గొని పక్షవాతం, ఫీట్స్, బీపి, షుగర్ రోగులకు 260 మందికి పరీక్షించి, దాతలు అభ్యాస్ స్కూల్ అధినేత వంగాల నిరంజన్రెడ్డి, శాస్త్రవేత్త బంటు భాస్కర్, సాఫ్ట్వేర్ ఇంజనీర్ రెహానా అలీ దాతృత్వంతో 260 మంది రోగులకు 4 నెలలకు సరిపడా మందులనుఅందజేశారు. శారీరక శ్రమ, చిన్న చిన్న పనులకు కాలినడకన వెళ్లాలని, బైకులు వాడొద్దన్నారు. ఆహారాన్ని మితంగా తీసుకోవాలని వైద్యుల సలహా మేరకు మందులు వాడాలన్నారు. నిర్వాహకులు కోలా శ్రీనివాస్, పాదురి రమణారెడ్డి మాట్లాడుతూ నిరుపేద రోగులకొరకు నిర్వహించబడుతున్న ఇట్టి ఆరోగ్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, శిభిరానికి దాతలు చేయుతన్నివ్వాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ కోమలి, రిటైర్డ్ ఎస్బిఐ డిజిఎం సైదిరెడ్డి, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు జి. సుదర్శన్ రెడ్డి, పి.సత్యనారాయణరావు, రమణారెడ్డి, మోర్తాల శ్రీనివాస్ రెడ్డి, మట్టారెడ్డి, శోభారాణి, సురేష్ కుమార్, ఫహీం తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫిలిం అవార్డు జ్యూరీ సభ్యుడిగా మిర్యాలగూడ వాసి మధు



**మిర్యాలగూడ,జూన్ 15, ( ప్రజాజ్యోతి ):** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందినప్రముఖ సీనియర్ జర్నలిస్టు, ఎఫ్సిసి రిటైర్డ్ జనరల్ మేనేజర్ వాకిటి మధుకు ఆదివారం హైదరాబాద్ హైటెక్ సిటీలో జరిగిన గద్దర్ అవార్డ్స్ లో బెస్ట్ జ్యూరీ మెంబర్ గా ఎన్నికయ్యారు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట రోడ్డు భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ల చేతుల మీదుగా మెమెంటో, ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఫిలిం అవార్డు ఎంపికలో ఉత్తమ విధులునిర్వహించినందుకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రత్యేకంగా అభినందించడం పట్ల పట్టణ ప్రముఖులు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**నాగారం జూన్ 15 ప్రజా జ్యోతి.** మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో అందె అనసూర్య భర్త యాదగిరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగిలి ఉపేందర్ రావు నిరుపేదలైన కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి 3000 రూపాయలు, 50 కేజీల బియ్యం ఆర్థిక సాయాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగు వెంకన్న, పెరమండ్ల జాన్ వెస్లీ, కల్లెట్ల పెల్లి రాములు, అందే బాలరాజు, లింగమల్లు, ఆకారపు సోమయ్య, ఆకారపు వెంకటయ్య, కల్లేట్లపల్లి వెంకన్న, కడారి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కెవిపిఎస్ కరపత్రాల ఆవిష్కరణ



**చిట్యాల జూన్ 15(ప్రజా జ్యోతి)బీ** జూన్ 22 23 తేదీలలో కట్టంగూర్ లో జరగనున్న కెవిపిఎస్ నల్లగొండ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వంటెపాక కృష్ణ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు చిట్యాల మండల కేంద్రంలో ఆదివారం నాడు కెవిపిఎస్ కరపత్రాలు ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా స్థాయి క్లాసులకు సంఘం రాష్ట్ర కార్యదర్శి టీ స్కై లాబ్ బాబు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొండేటి శ్రీను,పాలడుగు నాగార్జున తదితర నాయకులు హాజరు కానున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్,కెవిపియస్ జిల్లా కమిటీ సభ్యులు బొడ్డు బాబురావు, గాదె ఎల్లేష్,బరాల యాదగిరి,పాలు రమేష్,బీంపాక నర్సింహా,బోడ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి.. ప్రాణదాతలు కండి






మాజీ సిఎల్ పి నేత కుందూరు జానారెడ్డి

**హాలియా,జూన్15(ప్రజా జ్యోతి) :** రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని మాజీ సి ఎల్ పి నేత కుందూరు జానారెడ్డి అన్నారు. ఆదివారం హాలియా పట్టణంలోని సుమంగళి ఫంక్షన్ హాల్లో అమీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తల సేమియా వ్యాధి గ్రస్తుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల సేమియా వ్యాధి బాధితుల సహాయార్థం కోసం రక్తదాన శిబిరం అమీర్ అలీ ఫౌండేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ప్రతిరోజు రక్తం అవసరం ఉండి సరైన సమయంలో రక్తం లభించక ఎంతో మంది ప్రాణాలు కోల్పోవడం, ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. రక్తదానం చేయడం వలన ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చు అని తెలిపారు. రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావడం హర్షించదగ్గ విషయం అన్నారు. కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి నరేందర్ రెడ్డి, రాజా రమేష్ యాదవ్, సమాజ సేవకులు కందగట్ల సిద్దు రెడ్డి, జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మునీర్ అహ్మద్ షరీఫ్, ఇంద్రసేన, బాలేశ్వర్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహార్ మోహినుద్దీన్, షేక్ అన్వరుద్దీన్, మహమ్మద్ జానిపాష తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించాలి

సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి



**నాంపల్లి,జూన్,15(ప్రజాజ్యోతి):**నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించాలని సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి అన్నారు. నాంపల్లిలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నకిలీ విత్తనాలు అరికట్టడంతో పాటు రైతులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను, పురుగు మందులను అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. సీజన్ ప్రారంభ దశలోనే ఉన్నందున రెవిన్యూ, వ్యవసాయ పోలీస్ అధికారుల పర్యవేక్షణలో నకిలీ వ్యాపారస్తులను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. గతంలో రైతు భరోసా పెండింగ్లో ఉన్నటువంటి వారికి, 2025 కరిపి సీజన్ రైతు భరోసా రైతు ఖాతాలోని జమ చేయాలని ఆయన అన్నారు. రుణమాఫీ కానటువంటి రైతాంగానికి రుణమాఫీ చేసి తిరిగి పంట రుణాలు ఇవ్వాలని ఆయన అన్నారు. కొత్తగా పాస్ బుక్కు గలిగిన రైతాంగానికి నాబార్డ్ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారంగా రుణ పరిమితిని పెంచి రైతులకు పంట రుణాలు అందించాలని ఆయన అన్నారు. బీటీ-3 ప్రత్తి విత్తనాలు నాటిన వారికి , ఆ పొలంలో పనిచేసే వారందరికీ క్యాన్సర్, చర్మ సంబంధించిన వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, ఈ విత్తనాల పట్ల రైతులు జాగ్రత్తగా ఉండాలన్నారు. బీటీ-3 విత్తనాలను ప్రభుత్వం నిషేధించింది అంటే మనం అర్థం చేసుకోవాలన్నారు. భూభారతిపై రెవెన్యూ అధికారులు సరిగ్గా అవగాహన కల్పించకపోవడంతో ప్రజల నుండి స్పందన కరువైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు వాసిపాక ముత్తిలింగం, కొమ్ము లక్ష్మయ్య, పల్లెటి వెంకటయ్య రవి, సైదులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**మోతె జూన్ 15 (ప్రజాజ్యోతి):** ఆదివారం మోతె మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1992 1993 బ్యాచ్ విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనని ఘనంగా నిర్వహించారు. ఎప్పటి గురువులను ఘనంగా సన్మానించి గురువుల ఆశీర్వాదం తీసుకొని తరగతి గదిలో జరిగిన కొన్ని తీపి జ్ఞాపకాలను నెమురవేసుకొని ప్రయోజకులైన శిష్యులను చూసి అనంద భాష్పాలతో మనస్సు నిండా మురిసి పోయారు రామచంద్ర రెడ్డి నీలం రెడ్డి బిక్షం వెంకటేశ్వర్లు తిరుమల్ రెడ్డి చారి విద్యార్థులు కుటుంబ సభ్యులు అందరూ పాల్గొని అందరి అనుభవాలను పంచుకున్నారు కుటుంబ సభ్యులు అందరితో కలిసి సాంస్కృతి కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం లో ఇండ్ల పర్ష రామ్ వీరాచారి బ్రహ్మ చారి భద్రమ్మ రాధ గులాం ఉస్సెన్ మాసి రెడ్డి వెంకట్ నారాయణ కొమ్ము లింగా రాజు అశోక్ రెడ్డి గురువయ్య కృష్ణ మూర్తి సంజీవ రెడ్డి సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ గీత కార్మికుడు మృతి



**తుంగతుర్తి, జూన్ 15, (ప్రజా జ్యోతి):** తాటి చెట్టు పైనుండి ప్రమాదవశాత్తు కింద పడి తీవ్ర గాయాలు అయ్యి హైదరాబాదులో ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మరణించిన సంఘటన మండల పరిధిలోని గానుగబండ గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గీత కార్మికుడు పంజాల సోమయ్య ఈనెల రెండవ తేదీన సాయంత్రం తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఈ మేరకు వెన్నుపూస చేతులు విరగడంతో అపస్మారక స్థితికి చేరుకోవడంతో బంధువులు మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ కు తరలించి చికిత్స చేయించారు. అయితే పరిస్థితి విషమించి ఆదివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పరమేష్, దుర్గయ్య, సూర్య ప్రకాష్ తదితరులు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## రైతు వేదికల ద్వారా ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్



మండల వ్యవసాయ శాఖ అధికారి...బాలకృష్ణ

**తుంగతుర్తి, జూన్ 15, (ప్రజా జ్యోతి):** రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి బాలకృష్ణ తెలిపారు. ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం సాయంత్రం నాలుగు గంటలకు రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి ప్రత్యక్ష ప్రసారం ఉంటుందని తెలిపారు. కావున రైతులు, ప్రజా ప్రతినిధులు ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి తో ముఖాముఖి కార్యక్రమానికి హాజరై ముఖ్యమంత్రి ఇచ్చే సందేశాన్ని వినాలని కోరారు.

## ఘనంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి జన్మదిన వేడుకలు.....



**మోతె జూన్ 15(ప్రజాజ్యోతి):** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ,కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం మోతె మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ శ్రేణులు, కార్యకర్తలు అందరూ కలసి కేకు కటింగ్ చేసి,సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి వస్తుందాన్నారు.ప్రతికార్యకర్త కలిసి కట్టుగా పనిచేసి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలనీ సూచించారు..ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శిలు పెరుగు మధు, మైనంపాటి శ్రీనివాస్ రెడ్డిలు, కార్యదర్శి సైదా నాయక్, బిజెపి మల్ల పార్టీ అధ్యక్షుడు గుడిసె వెంకన్న,ధర్మారెడ్డి, రామచంద్రయ్య కళ్యాణ్ శ్రీకాంత్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# విశాల హృదయుడు ఆ ఆటోవాలా వృద్ధులు

**వికలాంగులకు ఉచిత సేవలు అందిస్తున్న ఆదర్శుడు**

**మిర్యాలగూడ,జూన్ 15, ( ప్రజాజ్యోతి ):** అతనో ఆటో డ్రైవర్... అయినా మానవత్వం మూర్తీభవించిన వ్యక్తి... తనకొచ్చే సంపాదన కొసింతైనా... వృద్ధులకు, వికలాంగులకు సేవ చేస్తూ... కొండంత ఆనందం పొందుతూ.... నలుగురికి ఆదర్శంగా నిలుస్తున్న వ్యక్తి. మిర్యాలగూడ పట్టణంలో ఓ ఆటోరిక్షాపై వికలాంగులు, వృద్ధులు, భిక్షగాళ్లకు ఉచిత ప్రయాణం అని రాసి అక్షరాల అమలు చేస్తున్న విశాల హృదయం, సేవా దృక్పథం కలిగిన అందుగుల సైదులు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని కుగ్రామం కొత్తూరుకు చెందినఆయన సాగిస్తున్నారు. దివ్యాంగులు, వృద్ధులు, భిక్షగాళ్లు నడిచి వెళ్లే సమయంలో తన దారిలో ఉంటే వెంటనే వారిని ఆటో రిక్షాలో ఎక్కించుకుని ఉచితంగా వారి గమ్యాన్ని చేరుస్తున్నారు. దీని వల్ల వచ్చే ఆదాయం తగ్గి పోతున్నదా అని ప్రశ్నిస్తే తన ఆటోలో రోజుకు ఐదారుగురు ఉచితంగా ప్రయాణించిన 800 నుండి 1000



రూపాయల వరకు ఆదాయం వస్తున్నదని ఎలాంటి బాధ లేదని తృప్తిగా ఉందని సైదులు అన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో సిఎన్జీ ఆటో కొనుగోలు చేసి పాత పద్ధతిలోనేసేవలందిస్తున్నానని ఆయనతెలిపారు. ఇదే విషయమై సైదులు ను ప్రశ్నించగా మనసులో తన వంతు వృద్ధులకు, వికలాంగులకు సహాయం చేయాలనిచేస్తున్నానన్నారు. పేదవాడు అయినప్పటికీ మరికొందరికి తన వంతు సహాయం చేయాలని మానవత్వం చూపుతున్న సైదులు సేవను ప్రతి ఒక్కరూఅభినందిస్తున్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి మూడవ వార్షికోత్సవం

**భక్తులకు అన్న ప్రసాద వితరణ**

**రామన్నపేట జూన్ 15 ప్రజా జ్యోతి.** రామన్నపేట అయ్యప్ప స్వామి దేవాలయం నందు మూడవ వార్షికోత్సవం వేడుకలు నిర్వహించడం జరిగింది. ఘనంగా హెూమం ,గణపతి పూజ ,అయ్యప్ప అభిషేకం తదుపరి ,అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది .ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ భైరవేణి లక్ష్మణ్, ఆలయ పూజారులు మట్టం శశిధర్, బాబు చారి, ఆలయ కమిటీ అధ్యక్షులు జాల శేఖర్ రెడ్డి, కమిటీ సభ్యులు కంశెట్టి శేఖర్, కదారి మల్లేష్,, మోటి గోపాల్, గంగాపురం నవీన్, సిద్ధం విజయ్ కుమార్, సాల్వేర్ రోజా లింగం, బాకూరి మల్లికార్జున్, బాకూరి శివ, బాలగోని శివ, బాలగోని రామ్ ,ఆర్ శివరాజ్, నూకల రమేష్, గోగు ప్రవీణ్, పల్లె విజయ్, భక్తులు మిరియాల వెంకటయ్య, మనం బిక్షం, భూసాని యాదగిరి, భాగ్య, కవిత, ఉష, దివ్య, జ్యోతి, రామన్నపేట



అయ్యప్ప భక్త బృందం, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పట్టించుకోని ప్రజాపాలన దరఖాస్తులు



**ప్రకటనకే పరిమితమైన పథకాలు**

**సిపిఎం మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్**

**గరిడేపల్లి,జూన్ 15(ప్రజా జ్యోతి):** ప్రజా పాలన పేరుతో దరఖాస్తులు పెట్టుకోమని పట్టించుకోవడంలేదని సిపిఎం మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామం లో సుందరి బిక్షమయ్య భవన్లో తుమ్మల సైదులు అధ్యక్షతన మండల కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకటనలకే తప్ప పథకాలు అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బి ఆర్ఎస్ తరహాలో 17 నెలలు అవుతున్న వితంతువు,వృద్ధా ప్యం,ఒంటరి మహిళల కు కొత్త పెన్షన్ మంజూరు లేక ఇబ్బంది పడుతున్నారని,ఇందిరమ్మ ఇళ్లు గురించి అడిగితే ఎలాంటి సమాధానం లేదని అన్నారు. వ్యవసాయ కార్మికులకి సంవత్సరానికి 12000 రూపాయలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం పేరుతో ఇస్తామని చెప్పి అది కూడా ఇవ్వటం లేదని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసి మాట నిలబెట్టుకోవాలని మాటలతో సరిపెడితే స్థానిక ఎన్నికల్లో గత ప్రభుత్వాన్ని చూసిన విధంగానే కాంగ్రెస్ కూడా చూస్తారని ప్రజల్లో వ్యతిరేక పెరిగింది దాన్ని గమనించిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో యానాల సోమయ్య,జుట్టుకొండ కలమ్మ, దోసపాటి బిక్షం,బి.శ్రీనివాస్ బోయిళ్ళ అర్జున్,మండల సైదులు,అంబటి బిక్షం, సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అహ్మదాబాద్ మృతులకు కొవ్వొత్తులతో నివాళులు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 15(ప్రజాజ్యోతి):**అహ్మదాబాద్ లోని విమాన ప్రమాదంలో 274 మంది మృతి చెందిన వారికి సంతాపాన్ని తెలియజేస్తూ సామాజిక కార్యకర్త,ప్రభుత్వ ఉపాధ్యాయులు రాచకొండ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద మృతులకు కొవ్వొత్తులతో నివాళులర్పించి మాట్లాడారు.మృతి చెందిన వారికి ఆత్మకు శాంతి కలగాలని మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ ఘటన జరగడం చాలా బాధాకరమని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మన్నెం యాదగిరి, గణేష్, రవీందర్, కృష్ణ, కృష్ణారెడ్డి, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు

## వీధిలో వీధిలైట్లు లేక ఇబ్బందులు

**గ్రామ సమస్యలను పట్టించుకోని విలేజ్ సెక్రెటరీ**



**చందూరు జూన్ 15 ( ప్రజా జ్యోతి):** నల్గొండ జిల్లా చందూరు మండల పరిధిలోని కస్తాల గ్రామంలో గ్రామ పంచాయతీ బజార్లో వీధిలైట్లు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని స్థానికులు అంటున్నారు. వీధిలైట్లు లేని కారణంగా గత కొన్ని రోజులకు ముందు స్థానిక ప్రజలపై వీధి కుక్కలు దాడి చేయడం జరిగింది. నాలుగు రోజుల క్రితం వీధిలైట్లు గురించి గ్రామపంచాయతీ కార్యదర్శి తెలియజేసిన స్పందించని విలేజ్ కార్యదర్శి అని స్థానికులు తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి కస్తాల గ్రామంలో వీధిలైట్లు ఏర్పాట్లు చేయాలని గ్రామస్తులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## కోరుట్లలో విషాదం.. విద్యుత్ షాక్‌తో ఇద్దరు మృతి.. ఆరుగురికి గాయాలు

**జగిత్యాల:** కోరుట్లలో విషాదం చోటు చేసుకుంది. వినాయక విగ్రహాలు తరలిస్తుండగా ఇద్దరు యువకులు మృతి చెందారు. మరో ఆరుగురికి తీవ్రగాయాలయ్యాయి. బాధితుల్ని అత్యవసర చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ దుర్ఘటనలో మృతులు బంటిసాయి,వినోద్‌లుగా గుర్తించారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. బాలాజీ కళా ఆర్ట్స్ విగ్రహాల తయారీ యజమాని అల్వాల వినోద్, బంటి సాయి అనే ఇద్దరు యువకులు కోరుట్ల పట్టణం శివారులోని వినాయక విగ్రహాల తయారు చేస్తున్నారు. అయితే, ఆదివారం షెడ్డులో ఉంచిన విగ్రహాలు తడిగా ఉండటంతో ఎండలో ఆరబెట్టేందుకు పక్కనే ఉన్న మరో షెడ్డుకు తరలించే ప్రయత్నం చేశారు. ఈ ప్రయత్నంలో కొండ్రికర్ల నుండి వచ్చే 133/11 కేవీ విద్యుత్ వైర్లకు 13అడుగుల వినాయక విగ్రహం తగిలింది. దీంతో ఆరు నుంచి తొమ్మిదిమందికి విద్యుత్ షాక్ తగిలింది.

# ఆశావాహుల్లో ఆశలు!

-మొదటిపేజీ తరువాయి

అభ్యర్థులలో ఆశలు రేకెత్తుతున్నట్లుగా తెలుస్తోంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రెండు దఫాలు ఒకే రిజర్వేషన్ విధానం తీసుకొచ్చింది. ఒకసారి టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల నిర్వహించగా రెండోసారిగా కాంగ్రెస్ ప్రభుత్వం అదే రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లనున్నట్టుగా తెలుస్తుంది. గత ప్రభుత్వం చేసిన రిజర్వేషన్ల విధానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మారుస్తుందని ఇప్పటివరకు ఆశావాహులు భావించారు. కానీ ప్రభుత్వం ఆ దిశగా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం, 15 రోజులలోనే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనున్నట్లుగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేయడంతో పాత రిజర్వేషన్లనే అమలు చేయనున్నట్లుగా స్పష్టమవుతున్నది. రిజర్వేషన్లు మారితే తమకు పోటీ చేసే అవకాశం దక్కుతుందని పలువురు ఆశ పడుతూ వచ్చారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్ల కొనసాగిస్తుండడంతో ఆశావాహుల్లో, రాజకీయ పార్టీలలో కొంత గందరగోళం నెలకొనే అవకాశం కనిపిస్తుంది. సంస్థాన్ నారాయణపురం మండలంలో 13 ఎంపీటీసీలు ఉండగా గత ఎన్నికల్లో అందులో పదింటిని బిఆర్ఎస్ పార్టీ గెలుపొంది ఎంపీపీ పదవిని కైవసం చేసుకున్నది. అప్పట్లో ఎంపీపీగా నారాయణపురం రెండవ ఎంపీటీసీ అభ్యర్థి గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి ఎంపీపీ అయ్యారు. సిపిఎం పార్టీ గుజ్జ నుంచి దోడ వినోద్ రెడ్డి, పుట్టపాక నుంచి మర్రి వసంత లను ఎంపీటీసీలుగా గెలిపించుకోగలిగారు. సిపిఐ పార్టీ నుంచి నారాయణపురం ఎంపీటీసీ 1 స్థానం నుంచి బచ్చనగోని గాలయ్య యాదవ్ గెలుపొందారు. కాంగ్రెస్ పార్టీకి మండలం నుంచి ఒక్క ఎంపీటీసీ స్థానం కూడా గెలిపించుకోలేకపోయింది. బిఆర్ఎస్ పార్టీ నుంచి పోర్లగడ్డ ఎంపీటీసీ స్థానంలో గెలుపొందిన ఆంగోత్ రాజు నాయక్ వైస్ అయ్యారు. కంకణాలగూడెం నుంచి దోనూరు శ్రావణి జైపాల్ రెడ్డి, గుడిమల్కాపురం నుంచి శివరాత్రి కవిత సాగర్, చిల్లాపురం నుంచి కరెంటోతు విజయ, జనగామ నుంచి గద్దం రాములమ్మ, పళ్ళగట్టు తండా నుంచి బానోతు రజిత, వావిళ్ళపల్లి నుంచి దోటి జంగయ్య, సర్వేల్ ఒకటో ఎంపీటీసీ స్థానం నుంచి ఈసం యాదయ్య, సర్వేల్ రెండో స్థానం నుంచి నర్రి పావని నరసింహ లు ఎంపీటీసీలుగా బిఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొందారు. గత ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గంలో ఎంపీపీ జడ్పీటీసీ రిజర్వేషన్లు ఇలా మునుగోడు నియోజకవర్గంలో గతంలో ఆరు మండలాలు ఉండేవి. బిఆర్ఎస్ ప్రభుత్వం ఉప ఎన్నికలకు ముందు గట్టుప్పల్ ను నూతన మండలం గా ఏర్పాటు చేసింది. నియోజకవర్గంలో ప్రస్తుతం గట్టుప్పల తో కలిపి ఏడు మండలాలు ఉన్నాయి. గత ఎన్నికల్లో సంస్థాన్ నారాయణపురం మండల ఎంపీపీ, జడ్పిటిసి స్థానాలను జనరల్ మహిళలకు కేటాయించారు. మునుగోడు మండలం లో ఎంపీపీ బీసీ జనరల్, జడ్పిటిసి బీసీ మహిళలకు, చండూరు మండలం ఎంపీపీ బీసీ మహిళ, జడ్పిటిసి బీసీ జనరల్ కేటాయించారు. మర్రిగూడ మండలం ఎంపీపీ జడ్పీటీసీలు జనరల్ కు కేటాయించారు. నాంపల్లి మండలం ఎంపీపీ జనరల్ మహిళ, జడ్పిటిసిని జనరల్ గా కేటాయించారు. చౌటుప్పల్ మండలం ఎంపీపీ జడ్పీటీసీలు రెండు జనరల్ కు కేటాయించారు. ప్రస్తుతం ప్రభుత్వం గత రిజర్వేషన్లనే కొనసాగిస్తున్నాము ప్రస్తుతం ఉన్న ఎంపీపీ, జడ్పిటిసి, సర్పంచులకు మున్సిపాలిటీలకు కూడా పాత రిజర్వేషన్లే వర్తించనున్నాయి.

## టైగర్ కన్జర్వేషన్ రిజర్వు జీవోను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలి



**కాగజ్ నగర్ :** కుమురంభీం టైగర్ కన్జర్వేషన్ రిజర్వు జీవోను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలి సిర్పూర్ శాసన సభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు డిమాండ్ చేశారు. పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎటువంటి సంప్రదింపులు లేకుండా ఏక పక్షంగా, ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం జీవో నం.49 ను తీసుకువచ్చిందని ఆరోపించారు. జీవో వల్ల జిల్లాలోని రైతులకు, గిరిజనులకు, గిరిజనేతరులకు తీరని అన్యాయం చేసిందని విమర్శించారు. ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గాల్లోని దాదాపు 4 లక్షల ఎకరాల అటవీ ప్రాంతాన్ని కన్జర్వేషన్ రిజర్వుగా ప్రకటించడంతో అభివృద్ధి పూర్తిగా కుంటుపడి, ప్రజలు తిరగలేని పరిస్థితి దాపురిస్తుందని తెలిపారు. ఇప్పటికే పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ రోడ్లకు కనీసం మరమ్మతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఇంకా కన్జర్వేషన్ రిజర్వు పేరిట అటవీ అనుమతులు వచ్చే పరిస్థితి ఉండదని విమర్శించారు. గ్రామాల్లో సీసీ రోడ్లు వేయలేని పరిస్థితి వచ్చిందని, తాగునీటికి బోరింగ్లు వేయనీయకుండా అటవీ అధికారులు అడ్డుకుంటున్నారని విమర్శించారు. ఇక టైగర్ కన్జర్వేషన్ రిజర్వు పేరిట అటవీ అధికారులు పెట్రేగి పోయి ప్రజల మాన ప్రాణాలతో చెలగాటం ఆడటం జరుగుతుందని ఆరోపించారు. జీవో నంబర్ 49పై ఆదివాసీ సంఘాలు ఆందోళన చేస్తుంటే, కనీసం మాట మాత్రం కూడా గిరిజన ఇన్చార్జి మంత్రి సీతక్క మాట మాత్రం స్పందించక పోవడం అన్యాయమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం గ్రామాల్లోకి వచ్చే కాంగ్రెస్ నాయకులను ఎక్కడికక్కడ నిలదీసి అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. రేపటి నుంచి బీజేపీ ఆధ్వర్యంలో తహసీల్ కార్యాలయాల ఎదుట జీవో నం.49 ప్రతులను దహనం చేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, పట్టణ అధ్యక్షులు శివ, మాజీ ఎంపీపీ కొప్పుల శంకర్, మండల అధ్యక్షులు పుల్ల అశోక్, మాజీ ఎంపీటీసీ గణపతి, తిరుపతి, గజ్జల లక్ష్మణ్, తిరుపతి గౌడ్, మహేష్, చిలుకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

**బెల్లంపల్లి :** తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బెల్లంపల్లి ఆటో డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని తలపెట్టినట్లు యూనియన్ మంచిర్యాల జిల్లా జేఏసీ అధ్యక్షుడు కట్ట రాంకుమార్ తెలిపారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంటా చౌరస్తాలో సింగరేణి అన్వేషణ విభాగం ప్రహరీని ఆనుకుని ఉన్న స్థలాన్ని ఆటో యూనియన్కు కేటాయించాలని పేర్కొన్నారు. ఆటో డ్రైవర్లకు భోజన వసతి, మీటింగ్ హాల్ ఏర్పాటు చేసుకోవడానికి ప్రస్తుతం ఉన్న ఆటో స్టాండ్ స్థలాన్ని కేటాయిస్తూ అనుమతినివ్వాలని కోరారు. పట్టణంలో ఉన్న పలు ఆటో స్టాండ్ స్థలాలు కబ్జాలకు గురయ్యాయని, భవిష్యత్తులో ఆ స్థలాలు మరింతగా కబ్జా కాకుండా కలెక్టర్ చొరవ చూపాలని పేర్కొన్నారు. 30 సంవత్సరాలుగా ఆటోలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నామని వివరించారు. కబ్జాలను అడ్డుకోకపోతే తాము రోడ్డున పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పల్లెటూరి బస్టాండ్ వెనుక ప్రస్తుత ఆటో స్టాండ్ను కొంతమంది కబ్జా చేయడానికి యత్నాలు చేస్తున్నా రని ఆరోపించారు. ఆ స్థలాన్ని ఆటో యూనియన్కు మంజూరు చేయాలని కోరారు.

## ఏరువాక కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి



**కూసుమంచి :** వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కూసుమంచిలో జరిగిన ఏరువాక కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన స్వయంగా అరక పట్టి చేల్లో అచ్చు తోలిన అనంతరం మహిళా కూలీలతో కలిసి పత్తి గింజలను నాటారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతులకు పెట్టుబడి సాయం నిమిత్తం రైతు భరోసా కార్యక్రమం కింద సోమవారం నుంచి పెట్టుబడి సాయం అందిస్తామని తెలిపారు. సాగులో ఉన్న ప్రతి ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున రైతు భరోసా అందిస్తామని హామీ ఇచ్చారు. వారం రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

## కేసుల పరిష్కారంలో రాజీమార్గమే రాజ మార్గం

**రాజేంద్రనగర్ :** కేసుల పరిష్కారంలో రాజీమార్గమే రాజ మార్గం అని రాజేంద్రనగర్ మండల్ న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ న్యాయమూర్తి నీలిమ అన్నారు. జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండల న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ పదకొండవ అదనపు న్యాయమూర్తి నీలిమ ఆధ్వర్యంలో ఆదివారం రాజేంద్రనగర్ లోని కోర్టు వద్ద నిర్వహించారు. ఇందులో భాగంగా మొత్తం 2,046 కేసులను పరిష్కరించారు. లోక్ అదాలత్ లో రాజీపడిన కేసులు 274,అడ్మిషన్ కేసులు 423,డంకన్ డ్రైవ్ కేసులు 957, సైబర్ క్రైమ్ కేసులు 118, ఇ-పెట్టి కేసులు 274 లను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో 13వ అదనపు న్యాయమూర్తి నిష్క పాత్రుడు, స్పెషల్ కోర్టు న్యాయమూర్తి రవికుమార్, ఏపీపీ ప్రవీణ్ నాయక్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కాసోజు యాదగిరి,కార్యదర్శి బందయ్య, లోక్అదాలత్ సభ్యులు వెంకట్ రెడ్డి, సుదర్శన్, సుధాకర్ రెడ్డి,సుజాత,వరప్రసాద్, సునిత, నరేష్ గౌడ్, సంబంధిత ఠాణాల ఎస్ హెచ్ ఓ లు,సిబ్బంది,బార్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.